This Model Question Paper contains 7 pages. **01T & 02T**

TELUGU, Paper - I & II

(First Language)

సమయం : 3 గం॥ 15 ని॥ **గరిష్ట మార్కులు : 100**

సూచనలు :

1) ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.

2) ప్రశ్న పత్రం చదువుకోవడానికి **15** ని॥లు, జవాబులు రాయడానికి **3** గం॥ లు సమయం ఉంటుంది.

3) ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.

4) సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

విభాగము - I (32 మా॥)

అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు)

1) **కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 8 = 8**

''ఆ–యేమీ? యొక రాణివాసమును బుణ్యా వాసమున్ దెచ్చినా

వా? యే హైందవుఁడైన నీ గతి సమర్యాదన్ బ్రవర్తించునే?

మా యాజ్ఞన్ గమనింపవో? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ

యాయు స్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్ జుమీ''.

(లేదా)

సురుచిర తారకా కుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ

స్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్

సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం

దెర యననొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమ దిక్తటంబునన్.

2) కింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. $1 \times 8 = 8$

వేదపురాణ శాస్త్ర .....

.....

.....

..... ఘుల్లు ఘుల్లనన్.

(లేదా)

నీరము తప్తలోహమున .....

.....

.....

..... నుత్తము గొల్చువారికిన్.

3) రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి. 8

అ) ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయాడు.

ఆ) బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు వాల్మీకి మహర్షి.

ఇ) తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకొన్నాడు రాముడు.

ఈ) రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

4) కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8

''దేశభాషలందు తెలుగు లెస్స' అని కీర్తించిన ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఈయన కొలువులో 'అష్టదిగ్గజము'లుగా పేరు పొందిన ఎనిమిది మంది కవులు ఉండేవారు. వారిలో 'ఆంధ్రకవితా పితామహుడు' అనే బిరుదుపొందినకవి అల్లసానిపెద్దన. ''వికటకవి''గా ఖ్యాతి గాంచిన వారు తెనాలి రామకృష్ణుడు. శ్రీకృష్ణదేవరాయలు రాజు గానే గాక, కవిగా కూడా ప్రసిద్ధుడు. ఈయన 'ఆముక్త మాల్యద' అనే ప్రబంధాన్ని రాశారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగుభాష సాహితీ పరిమళాలను విరజిమ్మి సుసంపన్నమైనదిగా రూపొందింది.

ప్రశ్నలు :

అ) శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష గొప్పతనాన్ని గురించి ఏమని కీర్తించారు?

ఆ) శ్రీకృష్ణదేవరాయల కొలువులో ఎంతమంది కవులుండేవారు?

ఇ) 'వికటకవి'గా ఖ్యాతి పొందిన వారెవరు?

ఈ) గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

విభాగము – II (36 మా॥)

వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. **3 × 4 = 12**

5) 'మాణిక్యవీణ' పాఠ్యభాగకవి 'విద్వాన్ విశ్వం' గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

6) 'పీఠిక' ప్రక్రియను వివరించండి.

7) 'కైక' పాత్రస్వభావం వివరించండి.

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24

8) ''పల్లెటూళ్ళు ప్రశాంతజీవితసౌఖ్యానికి పుట్టిళ్ళు'' – దీనిని సమర్థిస్తూ సమాధానం రాయండి.

(లేదా)

''గోరంతదీపాలు'' కథానికలోని వృద్ధునికి, ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని సొంతమాటల్లో వివరించండి.

9) శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణం మేమిటి?

(లేదా)

వాలి సుగ్రీవుల నడుమ విరోధం ఏర్పడటానికి గల కారణాలను వివరించండి.

10) ''సముద్రలంఘనం'' పాఠంలో ''హనుమంతుడు'' చూపిన శక్తియుక్తులను పొగుడుతూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మహిళలలో పై దాడులను ఖండిస్తూ కరపత్రం తయారు చేయండి.

విభాగము – III (32 మా॥)

భాషాంశాలు (32 మార్కులు)

11) ''శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది'' – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి. 2

12) కింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏ పద్యపాదమో రాయండి. 2

చిక్కని పాలపై మిసిమిఁజెందిన మీఁగడ పంచదారతో

కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి. $4 \times 2 = 8$

13) అ) వ్యాసునికి కాశీపట్టణము పై ఆగ్రహం కలిగింది. (గీతగీసిన పదానికి అర్థం రాయండి.)

ఆ) రాజు ప్రకృతి అందాలను తదేకంగా చూస్తూ నిలబడ్డాడు. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.) **2**

అ) సందేహంగా ఆ) అదేపనిగా

ఇ) కోపంగా ఈ)శాంతంగా

14) అ) మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం విను వీధులలో రెపరెపలాడాలి. (గీతగీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.)

ఆ) కౌముది మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. (గీతగీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి.) **2**

అ) వెన్నెల–చంద్రిక ఆ) చీకటి- తమము

ఇ) ఆకాశం–నభం ఈ) నక్షత్రం–తార

15) అ) విద్యార్థులు దోసములు లేకుండా రాయడానికి కృషిచేయాలి. (గీతగీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.)

ఆ) చట్టము దృష్టిలో అందరూ సమానులే! (గీతగీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి.) **2**

అ) చుట్టము ఆ) శాస్త్రము

ఇ) శాసనం ఈ)న్యాయము

16) అ) ఎదుటి వారికి చేసిన పుణ్యం ఊరికేపోదు. (గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.)

ఆ) మనిషికి గుణము ప్రధానం. (గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి.) **2**

అ) గణము ఆ) గనము

ఇ) గానము ఈ)గొనము

కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి. **6 × 1 = 6**

17) పల్లెటూరు దేశాభివృద్ధికి మూలం. (గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.) 1

18) మేము + అంతా. ఈ సంధి పదాలను కలిపి రాయండి. 1

19) ''ఓ మునీశ్వర! ఇటు రమ్ము'' అని పార్వతీదేవి వ్యాసుణ్ణి పిలిచింది.

(గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించి విడిగా రాయండి.) 1

అ) సవర్ణ దీర్ఘ సంధి ఆ) గుణ సంధి

ఇ) వృద్ధి సంధి ఈ) ఉత్వ సంధి

20) చూడాకర్ణుడు చంపకపతి పట్టణం లో నివసించేవాడు.

(గీతగీసిన సమాస పదానికి విగ్రహ వాక్యం రాయండి.) 1

21) నేటి సమాజంలో స్త్రీ పురుషులు సమానమే.

(గీతగీసిన పదం ఏ సమాసమో రాయండి.) 1

22) కింది పదాలలో షష్ఠీతత్పురుష సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1

అ) అసాధారణం ఆ) సూర్యచంద్రులు

ఇ) మానవ చరిత్ర ఈ) గంగానది

కింది జాతీయాలకు సూచించిన విధముగా జవాబులు రాయండి. **3 × 2 = 6**

23) పెద్దల ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష.

(ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి.) 2

24) 'కనువిప్పు' ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. 2

25) 'నీరుగారి పోవుట' అనే జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2

కింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు రాయండి. $8 \times 1 = 8$

26) ''ఆ పరివ్రాజకుడు సెప్పగావిని మిక్కిలి ఖిన్నుడసయితిని'' ఈ వాక్యానికి సరియైన ఆధునికభాషా పరివర్తనమును గుర్తించి విడిగా రాయండి. 1

అ) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను. ఆ) ఆ యతి చెప్పగా విని బాధపడితిని.

ఇ) ఆ ముని సెప్పగా విని కలత చెందితిని. ఈ) ఆ యతీశ్వరుడు చెప్పింది వింటిని.

27) విద్యార్థులు తరగతిలో అల్లరి చేస్తున్నారు. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.) 1

28) కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి. 1

అ) తింటూ ఆ) తినక

ఇ) తింటే ఈ) తిని

29) చిన్నయసూరి బాలవ్యాకరణం రచించాడు. (ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.) 1

30) 'రవి భారతాన్ని చదివాడు'. (ఈ వాక్యం కర్మణి వాక్యంగా మార్చినప్పుడు ఇలా ఉంటుంది.)

రవి చేత భారతం ..... (ఖాళీ పూరించి వాక్యం విడిగా రాయండి.) 1

31) ''దయచేసి నన్ను కాపాడు.'' (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.) 1

32) ''నేను తప్పక వస్తాను''. (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.) 1

33) ''మీరు లోపలికి రావచ్చు''. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.) 1

అ) విధ్యర్థకం ఆ) నిషేధార్థకం

ఇ) అనుమత్యర్థకం ఈ) అప్యర్థకం

01T & 02T

BLUE PRINT FOR MODEL PAPER

Subject : TELUGU (Paper - I & II) **Max. Marks:** 100 **Time :** 3 hrs.15min
(First Language)

I . విద్యా ప్రమాణాలు - భారత్వ పట్టిక

క్రమసంఖ్య	విద్యా ప్రమాణాలు	పేపర్ - I	పేపర్ - II	మార్కులు	శాతం
1.	అవగాహన - ప్రతిస్పందన	16	16	32	32%
2.	వ్యక్తీకరణ - సృజనాత్మకత	16	20	36	36%
3.	భాషాంశాలు	18	14	32	32%
	మొత్తం	**50**	**50**	**100**	**100%**

II . పాఠ్యభారత్వ పట్టిక/విషయరూప భారత్వ పట్టిక

క్రమసంఖ్య	పాఠ్యాంశాలు / విషయం	మార్కులు	శాతం
1.	పద్యం	20	20%
2.	గద్యం (అపరిచిత గద్యం తో కలిపి)	20	20%
3.	ఉపవాచకం	20	20%
4.	పద్యం / గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న	08	8%
5.	భాషాంశాలు	32	32%
	మొత్తం	**100**	**100%**

III . ప్రశ్నానురూప భారత్వ పట్టిక

క్రమసంఖ్య	ప్రశ్నరూపం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	మొత్తం మార్కులు	శాతం
1.	వ్యాసరూప ప్రశ్నలు	7	8	56	56%
2.	లఘు ప్రశ్నలు	3	4	12	12%
3.	అతిలఘు ప్రశ్నలు	9	2	18	18%
4.	లక్ష్యాత్మక ప్రశ్నలు	14	1	14	14%
	మొత్తం	**33**		**100**	**100%**

IV . 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

క్రమసంఖ్య	పాఠ్యాంశాలు	అవగాహన–ప్రతిస్పందన 32 మార్కులు			వ్యక్తీకరణ–సృజనాత్మకత 36 మార్కులు			భాషాంశాలు 32 మార్కులు			మొత్తం			
		వ్యాస	లఘు	లక్ష్య	వ్యాస	లఘు	లక్ష్య	లఘు	అతిలఘు	లక్ష్య	వ్యాస	లఘు	అతిలఘు	లక్ష్య
1.	పద్యం	$(8)^{2}$				$(4)^{1}$					$(8)^{2}$	$(4)^{1}$		
2.	గద్యం	$(8)^{1}$			$(8)^{1}$	$(4)^{1}$					$(8)^{2}$	$(4)^{1}$		
3.	ఉపవాచకం	$(8)^{1}$			$(8)^{1}$	$(4)^{1}$					$(8)^{2}$	$(4)^{1}$		
4.	పద్యం/గద్యంనుండి సృజనాత్మక ప్రశ్న				$(8)^{1}$						$(8)^{1}$			
5.	భాషాంశాలు								$(2)^{9}$	$(1)^{14}$			$(2)^{9}$	$(1)^{14}$
		32			**24**	**12**			**18**	**14**	**56**	**12**	**18**	**14**

★ బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

V . ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

క్రమసంఖ్య	విద్యా ప్రమాణాలు	ప్రశ్న సంఖ్య	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్నల స్వభావం	
I	అవగాహన – ప్రతిస్పందన	1.	ప్రతిపదార్థం	8	వ్యాసరూప	ముఖ్యమైన కంఠస్థ పద్యాలు
		2.	పద్యపూరణ చేసి భావం రాయటం.	8	వ్యాసరూప	ముఖ్యమైన కంఠస్థ పద్యాలు
		3.	సంఘటనక్రమం	8	వ్యాసరూప	బాల అయోధ్యకాండలలో ఒకదానినుండి ఇవ్వాలి
		4.	అపరిచితగద్యం	8	వ్యాసరూప	ఏదేని అపరిచిత గద్యం/వ్యవహార రూపం ఇవ్వాలి.
				32 మార్కులు		
II	వ్యక్తీకరణ – సృజనాత్మకత	5.	కవిపరిచయం	4	లఘుప్రశ్న	పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి
		6.	ప్రక్రియ లేదా నేపథ్యం	4	లఘుప్రశ్న	గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి
		7.	పాత్రస్వభావం	4	లఘుప్రశ్న	ఉపవాచకం లోని పాత్ర స్వభావం ఇవ్వాలి.
		8.	విషయాత్మకం	8	వ్యాసప్రశ్న	గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి
		9.	విషయాత్మకం	8	వ్యాసప్రశ్న	ఉపవాచకం లోని ప్రశ్న ఇవ్వాలి (సంఘటన క్రమం ఇచ్చిన కాండ నుండి ఇవ్వరాదు)
		10.	సృజనాత్మకం	8	వ్యాసప్రశ్న	పద్య, గద్య భాగాలలోనివి. (లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి మొదలగునవి)
				36 మార్కులు		

క్రమసంఖ్య	విద్యా ప్రమాణాలు	ప్రశ్న సంఖ్య	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్నల స్వభావం	
III	భాషాంశాలు	11.	అలంకారం గుర్తించడం	2	అతిలఘు	11పాఠాలలోని ముఖ్య అలంకారాలు
		12.	పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి, పద్యంపేరు రాయటం	2	అతిలఘు	ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్థూలం.
		13 నుండి 16 వరకు	అర్థం, పర్యాయ పదాలు, ప్రకృతి వికృతులు	4(4×2)	అతిలఘు	పాఠ్యాంశం నుండి, పాఠం చివర, పాఠ్య పుస్తకం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి.
		17 నుండి 22 వరకు	సంధులు, సమాసాలు	6(6×1)	లక్ష్యాత్మక	పాఠంనుండి, పాఠం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి.
		23	జాతీయం గుర్తించుట	2	అతిలఘు	పాఠాలలోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి.
		24	వాక్యప్రయోగం	2	అతిలఘు	
		25	జాతీయానికి అర్థం రాయుట	2	అతిలఘు	
		26 నుండి 33 వరకు	ఆధునిక వచనంలోకి మార్చుట, వ్యతిరేకార్థకవాక్యం, వ్యతిరేకక్రియ, కర్తరి, కర్మణి వాక్యాలు, వాక్యాలు- భేదాలు	8(8×1)	లక్ష్యాత్మక	పాఠ్యపుస్తక అభ్యాసాలను ఆధారం చేసుకొని ఇవ్వాలి. ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, సామర్థ్యార్థక, ప్రార్థనార్థక, సందేహార్థక, అనుమత్యర్థకం మొదలగునవి.
				32 మార్కులు		

This Model Question Paper contains 8 pages.

09T

TELUGU

(Second Language)

సమయం : 3 గం॥, 15 ని॥ **గరిష్ట మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1) ప్రశ్న పత్రంలో **నాలుగు విభాగాలు** ఉంటాయి.

2) ప్రశ్న పత్రం చదువు కోవడానికి **15** ని॥లు జవాబులు రాయడానికి **3** గం॥ సమయం ఉంటుంది.

3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు **సమాధాన పత్రంలోనే** రాయాలి.

4) సమాధానాలు **స్పష్టంగా, గుండ్రముగా** రాయాలి.

విభాగము – I

ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. **12 × 1 = 12**

1) వృషభం పరమేశ్వరుడి వాహనం. (గీతగీసిన పదం యొక్క అర్థాన్ని ఇచ్చిన పదాలలో గుర్తించి వ్రాయండి.)

గేదె	ఆవు	ఎద్దు

2) ఉమ రేపు వస్తుంది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందిందో గుర్తించి వ్రాయండి.)

వర్తమానకాలం	భవిష్యత్‌కాలం	భూతకాలం

3) నేను పాట పాడగలను. (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యమో గుర్తించి వ్రాయండి.)

ప్రశ్నార్థక వాక్యం	నిషేధార్థక వాక్యం	సామర్థ్యార్థక వాక్యం

4) చెట్టు ప్రగతికి మెట్టు. (గీతగీసిన పదానికి ఈ క్రింది వానిలో సరిపోయే పర్యాయ పదాన్ని గుర్తించి వ్రాయండి.)

తలపు	తనువు	తరువు

5) విద్య లేనివాడు వింత పశువు. (గీతగీసిన పదానికి క్రింద ఇచ్చిన పదాలలో వికృతి పదం గుర్తించి వ్రాయండి.)

చదువు	విద్దె	గద్దె

6) జానపదులు సంగీత ప్రియులు. (ఈ వాక్యంలో నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి.)

7) వేగంగా భోజనం చేసింది. (ఈ వాక్యంలో లింగాన్ని మార్చి వ్రాయండి.)

8) నవోదయం పాఠం చదివావా? (ఈ వాక్యం ఏ పురుష బోధక వాక్యమో వ్రాయండి.)

9) ''నీటికి నిలయమైనది''. (అనే వ్యుత్పత్త్యర్థం గల పదం వ్రాయండి.)

10) సమయాన్ని మంచి పనుల ..... వినియోగించాలి. (ఖాళీలో సరైన విభక్తి ప్రత్యయం వ్రాయండి.)

11) ''ఆదర్శం'' (అనే పదం ఉపయోగించి సొంత వాక్యం వ్రాయండి.)

12) ''అతిశయోక్తి'' అలంకారమునకు – (ఒక ఉదాహరణ వ్రాయండి.)

విభాగము – II

13) ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి. **4 × 1 = 4**

మన పల్లెల్లో ఆట పాటలకు వీడరాని చుట్టరికమున్నది. ఇవి మనస్సుకు ఉల్లాసం కలిగించే వేడకలు. యక్షగానాలు, తోలుబొమ్మలాటలతో పాటు భాగోతాలు మన పల్లెటూర్ల ప్రజలను రంజింప చేస్తున్నాయి. ఇవన్నీ తెలుగువారి కళాభిరుచికి మంచి నిదర్శనాలు.

ప్రశ్నలు :

అ) పై పేరా నందు ''<u>చెడ్డు</u>'' అనే పదానికి వ్యతిరేక పదం గుర్తించండి.

ఆ) ''ఉల్లాసం'' అనే పదానికి గణవిభజన చేయండి.

ఇ) ''వేడుకలు'' అనే పదానికి ఏకవచన పదం వ్రాయండి.

ఈ) ''ఆటయును, పాటయును'' అనే విగ్రహ వాక్యానికి సమాస పదం గుర్తించి వ్రాయండి.

14) ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **4 × 1 = 4**

ధర్మరాజు వేదవేదాంగాలు చదివి, రాయసూయాది సత్క్రతువులు సాగించినవాడు. చతురంగ బల సమన్వితుడు అయినా శాంతంగా తమ రాజ్యం తమకు లభిస్తే యుద్ధం అవసరం లేదు అంటున్నాడు. తాత-తండ్రులు నేర్పిన క్షాత్ర ధర్మాన్ని పాలించటం కోసమే అది కోరుతున్నాడు. ఇంతకూ నువ్వు యుద్ధం, యుద్ధం అంటున్నావే! యుద్ధం క్షాత్ర ధర్మం కాదంటావా, శత్రువులకు భయపడి పారిపోవడం వీర ధర్మమా! అదేదో నువ్వు చెబితే వినాలని కుతూహల పడుతున్నాను. ప్రజలు ధర్మ మార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మప్రతులనే న్యాయాధిపతులుగా నియోగించాలి. క్రూరులను దండించాలి. కౌరవులు చెయ్యని పాపకార్యం లేదు.

ప్రశ్నలు :

అ) ధర్మరాజు ఏం కోరుకొంటున్నాడు?

ఆ) ప్రభువు ఎలా ఉండాలి?

ఇ) ధర్మవర్తనుడు అంటే అర్థం ఏమిటి?

ఈ) యుద్ధం క్షాత్ర ధర్మం అవుతుందా? ఎందుకు?

15) ఈ క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. **4 × 1 = 4**

ప్రపంచంలో ఆకలితో ఉన్న మనిషి ఎటువంటి పాపానికైనా ఒడిగడతారు. మానవుడు అన్నం కోసం ఎన్నో దారుణాలు చేస్తాడు. దయగల గుండె గలవారే ఆశకు దూరమవుతారు. ఆకలితో అలమటించే ప్రాణికి ఇంత అన్నం పెట్టడం కంటే ఏ దానమూ గొప్పది కాదు. అటువంటి అన్నదానం చేసిన వారు పుణ్యాత్ములు.

ప్రశ్నలు :

అ) మనిషి పాపానికి ఒడిగట్టడానికి ముఖ్య కారణం ఏమిటి?

ఎ) ఆకలి　　బి) అప్పు

సి) కోపం　　డి) కీర్తి

ఆ) ఎవరు ఆశ లేకుండా ఉంటారు?

ఎ) పగ ఉన్నవారు　　బి) దయగల గుండె గలవారు

సి) ఆకలిగా ఉన్నవారు　　డి) నిద్రలేని వారు

ఇ) అన్ని దానాల్లోకి ఏ దానం గొప్పది?

ఎ) వస్త్ర దానం　　బి) భూ దానం

సి) అన్న దానం　　డి) పుస్తక దానం

ఈ) ఎవరు పుణ్యాత్ములు?

ఎ) అన్నదానం చేసినవారు　　బి) పాపం చేసినవారు

సి) తప్పులు చేసినవారు　　డి) ఆటలు ఆడేవారు

ఈ క్రింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 × 1 = 4**

16) పరహితము సేయునెవ్వఁడు
పరమహితుండగును భూతపంచకమునకున్
బరహితమె పరము ధర్మము
పరహితునకు నెదురులేదు పర్వేందు ముఖీ!

ప్రశ్నలు :

అ) పరము ధర్మముగా చెప్పబడిన అంశం ఏది?

ఆ) భూత పంచకము అనగా ఏమి?

ఇ) పరహితము అనగా అర్థమేమి?

ఈ) ధర్మము – ..... వికృతి పదం రాయండి.

17) ఈ క్రింది పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి. **4 × 1 = 4**

అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

ప్రశ్నలు :

అ) సజ్జనుడు ఎలా మాట్లాడుతాడు?

ఎ) చల్లగా　　బి) గట్టిగా

సి) ఆడంబరంగా　　డి) డాంబికంగా

ఆ) అల్పుడు ఎలా మాట్లాడుతాడు?

ఎ) గూఢంగా　　బి) ఆడంబరంగా

సి) కలతగా　　డి) చల్లగా

ఇ) అల్పుడిని కవి దేనితో పోల్చాడు?

ఎ) కనకం　　బి) కాంతారం

సి) కంచు　　డి) కానసం

ఈ) ఈ పద్యంలోని మకుట పాదం ఏది?

ఎ) విశ్వదాభిరామ వినురవేమ!　　బి) అల్పుడెప్పుడు పల్కు

సి) కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా?　　డి) సజ్జనుండు పల్కు చల్లగాను

18) ఈ క్రింది ప్రకటన చదివి, అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 × 1 = 4**

ప్రకటన

దరఖాస్తు చివరి తేది 30-01-2020

ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశానికి అడ్మిషన్లు జరుగుచున్నవి. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి పాఠశాలలో 80 మందికి ప్రవేశం కల్పిస్తారు.

ఇట్లు,

విద్యాశాఖ, ఆం॥ప్ర.

ప్రశ్నలు :

అ) పై ప్రకటన దేనికి సంబంధించినది?

ఆ) ప్రతి మోడల్ స్కూల్‌లో ఎన్ని అడ్మిషన్లు తీసుకుంటారు?

ఇ) ప్రకటన ఇచ్చినవారు ఎవరు?

ఈ) దరఖాస్తు చేసుకోవటానికి చివరి తేది ఎంత?

19) మీరు చూసిన వివాహ ఘట్టాన్ని వివరిస్తూ వ్రాయండి. **4**

20) గురువుని ఆశ్రయించటం వల్ల ప్రయోజనం ఏమిటి? మీ మాటల్లో వ్రాయండి. **4**

విభాగము – III

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి. $8 \times 2 = 16$

21) మీ దృష్టిలో మహాత్ములు అంటే ఎవరు?

22) నేటి వివాహ వేడుకల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో వ్రాయండి.

23) రాయబారిగా వెళ్ళేవారికి ఉండాల్సిన లక్షణాలు ఏమి?

24) వరకట్నం విషయంలో తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు?

25) క్రయపత్రం అంటే ఏమిటి? ఏ సందర్భాల్లో దీన్ని ఉపయోగిస్తారు?

26) అక్కన్న మాదన్నల గురించి వ్రాయండి.

27) ఎమ్.ఎస్ సుబ్బలక్ష్మీ సంగీత సేవ గురించి వ్రాయండి.

28) బుద్ధుని అష్టాంగ మార్గాలను వ్రాయండి.

విభాగము – IV

ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం వ్రాయండి. $1 \times 8 = 8$

29) ''నవోదయం'' అనే పాఠ్యాంశం ద్వారా నీవేమి గ్రహించావో వ్రాయండి.

(లేదా)

30) మీరు ఎవరిని ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారు ? ఎందుకు ? వివరించండి.

ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం వ్రాయండి. **1 × 8 = 8**

31) ''పరివిక్రయం'' నాటకంలోని లింగరాజు స్వభావాన్ని వర్ణించండి.

(లేదా)

32) జానపద నృత్య సంగీతాల్లోని గొప్పదనాన్ని వివరించండి.

ఈ క్రింది ఇచ్చిన పదాలతో ఒక నీతి కథను సొంతంగా రాయండి. **1 × 8 = 8**

33) నది – చెట్లు – పావురం – చీమ – వేటగాడు – బాణం – నీతి.

ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం రాయండి. **1 × 8 = 8**

34) ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

(లేదా)

35) మీ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థను సరిచేయమని మున్సిపల్ కమీషనరు గార్కి లేఖ వ్రాయండి.

ఈ క్రింది వ్యాసములలో ఏదైనా ఒకదానికి సవివరంగా సమాధానం వ్రాయండి. **1 × 8 = 8**

36) ''ఒక రంగంలో రాణించలేని వాళ్ళు వేరే రంగంలో రాణించవచ్చు''. దీనిపై మీ అభిప్రాయాలతో ఒక వ్యాసం వ్రాయండి.

(లేదా)

37) నిత్య జీవితంలో సెల్‌ఫోన్ వాడకం వల్ల లాభ నష్టాలను వివరిస్తూ వ్యాసం వ్రాయండి.

ప్రశ్నాపత్ర నిర్మాణం – ప్రశ్నల వారీ విశ్లేషణ

క్ర.సం	ప్ర.సం.	ప్రశ్నల విశ్లేషణ	మార్కులు
1	1-12	భాషాంశాల నుండి 12 ఏక పద/ ఏకవాక్య సమాధాన ప్రశ్నలు ఇవ్వబడును. అర్థాలు, విభక్తి ప్రత్యయాలు, భాషాభాగాలు, లింగాలు, కాలాలు, పురుషలు, పర్యాయపదాలు, ప్రకృతి వికృతులు, సొంతవాక్యాలు, వాక్యాలు, వ్యుత్పత్తులు, అలంకారాలు	12
2	13	పేరాగ్రాఫ్ నుండి 4 ఏకపద/ఏకవాక్య వ్యాకరణాంశ ప్రశ్నలు ఇవ్వబడును. (వ్యతిరేకపదాలు, నానార్థాలు, సమాసాలు, సంధులు, వచనాలు, కర్తరీ, కర్మణీ వాక్యాలు, చంధస్సు).	4
3	14	ఒక పరిచితగద్యం ఇచ్చి అందులో నుండి 4 అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును.	4
4	15	ఒక అపరిచిత గద్యం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును.	4
5	16	ఒక పరిచితపద్యం ఇచ్చి అందులో నుండి 4 అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును.	4
6	17	ఒక అపరిచితపద్యం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును.	4
7	18	ప్రకటన/సంభాషణ/కరపత్రం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును.	4
8	19	పద్యభాగం నుండి 6 వాక్యాలలో సమాధానం రాసేలా ఒక లఘుప్రశ్న ఇవ్వబడును.	4
9	20	పద్యభాగం నుండి 6 వాక్యాలలో సమాధానం రాసేలా ఒక లఘుప్రశ్న ఇవ్వబడును.	4
10	21-22	పద్యభాగం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 2 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును	4
11	23-25	గద్యభాగం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 3 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును	6
12	26-28	ఉపవాచకం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 3 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును	6
13	29/30	పద్యభాగం నుండి 10 వాక్యాలలో సమాధానం రాసేలా 2 వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును.	8
14	31/32	గద్యభాగం నుండి 10 వాక్యాలలో సమాధానం రాసేలా 2 వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును.	8
15	33	ఇచ్చిన ముఖ్యమైన పదాలతో ఒక నీతి కథను సొంతంగా రాసేలా సృజనాత్మక ప్రశ్న ఇవ్వబడును.	8
16	34/35	లేఖా రచనలో భాగంగా రెండు లేఖలు ఇవ్వబడును	8
17	36/37	వ్యాసరచనలో భాగంగా రెండు వ్యాసాలు ఇవ్వబడును	8

Scanned with CamScanner

విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

క్ర. సం	విద్యాప్రమాణాలు	మార్కులు	శాతం
1	అవగాహన – ప్రతిస్పందన	20	20%
2	వ్యక్తీకరణ	40	40%
	సృజనాత్మకత	24	24%
3	భాషాంశాలు	16	16%
	మొత్తం	100	100%

ప్రశ్నలరూప భారత్వ పట్టిక

క్ర. సం	ప్రశ్నల రకము	ప్రశ్నల సంఖ్య	కేటాయించిన మార్కులు	శాతం
1	వ్యాసరూప	9(5)	5×8=40	40%
2	లఘు సమాధాన	8	8×4=32	32%
3	అతి లఘు	8	8×2=16	16%
4	లక్ష్యాత్మక	12	12×1=12	12%
	మొత్తం	37	100	100%

Scanned with CamScanner

ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

క్ర. సం	విద్యాప్రమాణాలు	మార్కులు	శాతం
1	కఠినం	25	25%
2	సాధారణం	50	50%
3	సులభం	25	25%
	మొత్తం	100	100%

ప్రశ్నల వారీ సమయ విభజన

క్ర. సం	ప్రశ్నసంఖ్య	ప్రశ్నలు స్వభావం	సమయం
1	1-12	లక్ష్యాత్మక ప్రశ్నలు	15 ని॥
2	13-20	లఘుప్రశ్నలు	40 ని॥
3	21-28	అతి లఘు ప్రశ్నలు	35 ని॥
4	29-37	వ్యాసరూప ప్రశ్నలు	75 ని॥
ప్రశ్నాపత్రం చదువుటకు కేటాయించిన సమయం			15 ని॥
మొత్తం సమయం			3 గం॥

Scanned with CamScanner

10వ తరగతి - ద్వితీయ భాష తెలుగు
నిర్ధిష్ట ప్రశ్న పత్ర ప్రణాళిక

క్ర.స	విద్యాప్రమాణాలు	అవగాహన - ప్రతిస్పందన				వ్యక్తీకరణ - సృజనాత్మకత				భాషాంశాలు			మొత్తం			
	పాఠ్యాంశాలు	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	వ్యాస	లఘు	లక్ష్య	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య
1	పద్యం	-	1(4)	-	-	1(8)	1(4)	2(2)	-	-	-	-	1(8)	2(4)	2(2)	-
2	గద్యం	-	1(4)	-	-	1(8)	1(4)	3(2)	-	-	-	-	1(8)	2(4)	3(2)	-
3	అపరిచిత పద్యం	-	1(4)	-	-	-	-	-	-	-	-	-	-	1(4)	-	-
4	అపరిచిత గద్యం	-	1(4)	-	-	-	-	-	-	-	-	-	-	1(4)	-	-
5	కరపత్రం/సంభాషణలు	-	1(4)	-	-	-	-	-	-	-	-	-	-	1(4)	-	-
6	ఉపవాచకం	-	-	-	-	-	-	3(2)	-	-	-	-	-	-	3(2)	-
7	నీతి కథ	-	-	-	-	1(8)	-	-	-	-	-	-	1(8)	-	-	-
8	లేఖారచన	-	-	-	-	1(8)	-	-	-	-	-	-	1(8)	-	-	-
9	వ్యాసములు	-	-	-	-	1(8)	-	-	-	-	-	-	1(8)	-	-	-
10	భాషాంశాలు	-	-	-	-	-	-	-	-	-	1(4)	12(1)	-	1(4)	-	12(1)
	మొత్తం	-	**20**	-	-	**40**	**08**	**16**	-	-	**04**	**12**	**40**	**32**	**16**	**12**
		20				**64**				**16**			**100**			

Scanned with CamScanner

This Model Question Paper contains 7 pages.

03T

TELUGU, Paper - I

(First Language)

(Composite Course)

సమయం : 3 గం॥ 15 ని॥ **గరిష్ట మార్కులు : 70**

విద్యార్థులకు సూచనలు :

1) విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

2) ప్రశ్న పత్రాన్ని చదువుకోవడానికి **15** ని॥లు సమయం; సమాధానాలు వ్రాయడానికి **3** గం॥ సమయం ఇవ్వబడినది.

3) భాషాంశాలకు సంబంధించిన అతిలఘు సమాధాన ప్రశ్నలకు, బహుళైచ్ఛిక ప్రశ్నలకు సంబంధించిన జవాబులను, సొంత వాక్యాలను ప్రధాన సమాధాన పత్రంలోనే (Main Answer Book) వ్రాయాలి. ప్రశ్న పత్రంలో జవాబులు వ్రాసి, ప్రధాన సమాధాన పత్రంతో జతచేసి ఇవ్వకూడదు.

4) భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో వ్రాయాలి.

5) సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాషలోను ఉండేటట్లుగా వ్రాయాలి.

విభాగము – I

I. భాషాంశాలు : పదజాలం – వ్యాకరణం (12 మార్కులు)

1) ఈ క్రింది అతిలఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధంగా ఒకపదంలో జవాబులు వ్రాయండి. $8 \times 1 = 8$

అ) <u>పసిడి</u> ఆభరణములు విలువగలవి.

(గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి.)

ఆ) పతిని సేవించుటయే వ్రతముగా కలది.

(అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని వ్రాయండి.)

ఇ) <u>మహిళ</u> అందిరికి పూజ్యురాలు.

(గీతగీసిన పదానికి రెండు పర్యాయ పదాలు వ్రాయండి.)

ఈ) కాలం చాలా విలువైనది.

(గీతగీసిన పదానికి రెండు నానార్థపదాలు వ్రాయండి.)

ఉ) విద్యార్థులు యాత్రచేశారు.

(గీతగీసిన పదానికి వికృతి పదం వ్రాయండి.)

ఊ) పూరీక్షేత్రం అత్యంత పవిత్రమైనది. ఇక్కడికి దేశం నలుదిక్కుల నుండి భక్తులు వస్తారు. ఇక్కడి జగన్నాథుడు అందరికి శుభాన్ని కల్గిస్తాడు. ఇక్కడ జరిగే రథోత్సవం కనుల పండుగను కలుగజేస్తుంది. ఈ వాక్యాల్లోని అనునాసిక సంధి పదాన్ని గుర్తించి వ్రాయండి.

ఋ) మానవులు యథాశక్తి గా దానం చేయాలి.

(గీతగీసిన పదానికి సమాసం పేరును వ్రాయండి.)

ఌ) బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి.

(ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము?)

2) క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబు గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని వ్రాయండి. **2 × 1 = 2**

అ) రాజు కువలయానందకరుడు :- ఇందులోని అలంకారాన్ని గుర్తించి రాయండి.

A) శ్లేషాలంకారము

B) ఉపమాలంకారము

C) యమకాలంకారము

ఆ) నీ కంటెన్ – ఇది ఏ గణమో గుర్తించి వ్రాయండి.

A) 'మ' గణము

B) 'జ' గణము

C) 'త' గణము

3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన సొంత వాక్యాలను వ్రాయండి. **2 × 1 = 2**

అ) సాన్నిధ్యం

ఆ) ఆశీర్వాదం

II. అవగాహన – ప్రతిస్పందన : (20 మార్కులు)

4. **క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **1 × 5 = 5**

శివరాజంతట మేల్కుసుంగుcదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో

నవసౌదామినిcబోలు నా యవనకాంతా రత్నమున్ భక్తి గౌ

రవముల్ వాఱcగc జూచి పల్కె వనితా రత్నంబు లీ భవ్యహైం

దవ భూజంగము పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!

(లేదా)

సురుచిరతారకా కుసుమశోభి నభోంగణభూమిcగాలమ

న్గరువపు సూత్రధారి జతసంబున దిక్పతికోటి ముందటన్

సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోపుcబెం

దెరయ నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

మాటకు ప్రాణము సత్యము
కోటకు ప్రాణంబు సుభటకోటి ధరిత్రిన్
బోటికి ప్రాణము మానము
చీటికి ప్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ!

ప్రశ్నలు:

అ) మాటకు ప్రాణము ఏది?

ఆ) సుభటకోటి ధరిత్రి దేనికి ప్రాణము?

ఇ) బోటికి ప్రాణము ఏది?

ఈ) సంతకము దేనికి ప్రాణము?

ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది?

6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో జవాబులు వ్రాయండి. **5 × 1 = 5**

తెలుగు సాహిత్యం అత్యంత పురాతనమైనది. వేయి సంవత్సరాలకుపైగా ఘనచరిత్ర మన సాహిత్య సంపదకు ఉంది. ఎందరో రాజులు తెలుగు సాహిత్యాన్ని పోషించారు. శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు సాహిత్యానికి చేసిన సేవ అమూల్యమైనది. రాయల కాలంలో తెలుగు సాహిత్యం సుసంపన్నమైంది. రాయలకాలం తెలుగు సాహిత్యానికి స్వర్ణ యుగం. రాయలు ''ఆంధ్ర భోజుడు'' అని కీర్తింపబడినాడు. శ్రీకృష్ణదేవరాయలు రచించిన ''ఆముక్త మాల్యద'' అనే ప్రబంధం అత్యుత్తమ ప్రబంధంగా కీర్తింపబడింది. రాయలు అష్టదిగ్గజకవులను పోషించాడు.

అష్టదిగ్గజకవులలో అల్లసానిపెద్దన ప్రసిద్ధుడు. పెద్దనకు 'ఆంధ్రకవితా పితామహుడు' అనే బిరుదు

ఉంది. తెనాలి రామకృష్ణుడు వికటకవిగా ప్రసిద్ధిచెందాడు. తెనాలి రామకృష్ణుడు 'పాండురంగ మాహాత్మ్యం' అనే ప్రబంధాన్ని రచించాడు. ధూర్జటి రాయల ఆస్థానంలో ఉండికూడా రాజనింద చేశాడు. రాయలు ''దేశభాషలందు తెలుగు లెస్స'' అని తెలుగును కీర్తించాడు.

ప్రశ్నలు:

అ) శ్రీకృష్ణదేవరాయలు రచించిన ప్రబంధం పేరు ఏమిటి?

ఆ) ఎవరి కాలంలో తెలుగు సాహిత్యం సుసంపన్నమైంది?

ఇ) పెద్దనకు గల బిరుదు ఏమిటి?

ఈ) పాండురంగ మాహాత్మ్యం అనే ప్రబంధాన్ని వ్రాసిన కవి ఎవరు?

ఉ) రాయల ఆస్థానంలో ఉండికూడా రాజనింద చేసిన కవి ఎవరు?

7. క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా వాక్యాలు ఏ కాండకు సంబంధినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు వ్రాయండి. **5 × 1 = 5**

అ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు.

ఆ) శ్రీరాముడు యుద్ధ రంగంలో బ్రహ్మాస్త్రంతో రావణుని సంహరించాడు.

ఇ) లంకను కాల్చిన హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

ఈ) భరతుడు రాముని పాదుకలను తీసుకొని నందిగ్రామం చేరాడు.

ఉ) మారీచుడు బంగారు జింకగా మారి శ్రీరాముని ఆశ్రమప్రాంతంలో తిరుగుతున్నాడు.

03T

III. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (38 మార్కులు)

అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు వ్రాయండి. 9 × 2 = 18

8) 'వెన్నెల' పాఠ్యభాగ రచయిత ఎట్టన గురించి వివరించండి.

9) 'శతకమధురిమ' పాఠ్యభాగ ప్రక్రియ అయిన 'శతకం' అనే ప్రక్రియను గురించి వ్రాయండి.

10) 'జానపదుని జాబు' పాఠ్యభాగ రచయిత బోయి భీమన్న గారిని గురించి వ్రాయండి.

11) 'మా ప్రయత్నం' పాఠ్యభాగ ప్రక్రియ అయిన 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

12) 'పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి' – దీనిని వివరించండి.

13) చిత్రగ్రీవం గురించి మీకు ఆశ్చర్యం కలగించిన విషయాలను వ్రాయండి.

14) రావణుని పాత్ర స్వభావాన్ని గురించి వ్రాయండి.

15) 'అన్నా! ఈదైన్యాన్ని పదులు. అదే మనకు మేలు చేస్తుంది' అని పలికిన లక్ష్మణుని మాటలను బట్టి మీరు ఏమి గ్రహించారు.'

16) అంగద రాయబార వృత్తాంతాన్ని వివరించండి.

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు వ్రాయండి. 4 × 5 = 20

17) కోపం అనర్థదాయకమని వివరించి, దానిని భిక్షపాఠ్యభాగం ఆధారంగా సమర్థించండి.

(లేదా)

'శతకమధురిమ' పాఠ్యభాగం ఆధారంగా సజ్జనుని లక్షణాలను వ్రాయండి.

18) శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

(లేదా)

'గోరంతదీపాలు' పాఠం ఆధారంగా వృద్ధుని పాత్ర స్వభావాన్ని, అతని గొప్పదనాన్ని సొంతమాటల్లో వ్రాయండి.

19) వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానాన్ని వివరించండి.

(లేదా)

శ్రీరామచంద్రుని గుణగణాలను సొంతమాటల్లో వ్రాయండి.

20) మీ పాఠశాలకు ముఖ్యఅతిథులుగా వచ్చిన శతక కవులను ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.

(లేదా)

మీరు దర్శించిన పల్లెటూరి గొప్పదనాన్ని, అక్కడి ప్రజలమధ్యగల సంబంధాలను, ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

03T

ప్రశ్న పత్ర విశ్లేషణ పట్టిక - ప్రథమ భాష - కాంపోజిట్ తెలుగు

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	ప్రశ్నల రకం	మార్కులు	ప్రశ్నల స్వభావం
I.	భాషాంశాలు	1. ఏకపద జవాబులు	8 (అ-ఋ)	❖ అర్థము, వ్యుత్పత్త్యర్థము, పర్యాయపదాలు, నానార్థాలు, ప్రకృతి-వికృతులు, సంధి, సమాసము, ఏ రకమైన సంశ్లిష్టమైన వాక్యము గుర్తించుట.
		2. బహుళైచ్ఛిక ప్రశ్నలు	2 (అ - ఆ)	❖ అలంకారము (ఉదాహరణమునకు అలంకారమును గుర్తించుట), గణమును గుర్తించుట.
		3. వాక్యరూప ప్రశ్నలు	2 (అ - ఆ)	❖ సొంత వాక్యములు వ్రాయుట.
II.	అవగాహన - ప్రతిస్పందన	4. పద్యపూరణ - భావం (లేదా) ప్రతిపదార్థం	5	❖ * నక్షత్రం గుర్తుగల పద్యాలను అడగాలి.
		5. అపరిచిత పద్యం	5	❖ సుమతీ, వేమన, కుమార, తెలుగు మొదలైన శతక పద్యాల నుండి చిన్న పద్యం ఇవ్వాలి.
		6. అపరిచిత గద్యం	5	❖ సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి.
		7. రామాయణం నుండి 5 వాక్యాలు ఇచ్చి కాండల పేర్లు గుర్తించి రాయడం.	5	❖ ఉపవాచకం నుండి 6 కాండల నుండి 5 వాక్యాలు ఇవ్వాలి.
III.	వ్యక్తీకరణ (సృజనాత్మకత)	❖ లఘు ప్రశ్నలు	9×2=18	**లఘు ప్రశ్నలు** 8. పద్య భాగం నుండి కవి పరిచయం 9. పద్యభాగ ప్రక్రియ 10. గద్య భాగం నుండి కవి పరిచయం 11. గద్యభాగ ప్రక్రియ 12, 13 గద్య భాగం నుండి లఘు ప్రశ్నలు 2. 14-16 ఉపవాచకం నుండి పాత్ర స్వభావాలు 3.
		❖ వ్యాసరూప ప్రశ్నలు	4×5=20	**(17-20)** పద్యం, గద్యం, రామాయణం (ఉపవాచకం), సృజనాత్మక అంశాల నుండి రెండేసి ప్రశ్నలను అడగాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి.

ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక

కాంపోజిట్ - తెలుగు

(గరిష్ఠ మార్కులు : 70) (సమయం : 3.15 ని॥లు

I. భాషాంశాలు (12 మార్కులు)

1) అతి లఘు ప్రశ్నలు (ఒక్క పదంలో జవాబులు) (అ - ఋ వరకు) 8 × 1 = 8

అ) పదము-అర్థము
ఆ) వ్యుత్పత్త్యర్థాలు
ఇ) పర్యాయపదాలు
ఈ) నానార్థాలు
ఉ) ప్రకృతి - వికృతులు
ఊ) సంధి పదం - (విడదీయుట, కలుపుట, సంధి పేరు)
ఋ) సమాస పదం - (విగ్రహవాక్యం, సమాసం పేరు, సమాస పదం)
ౠ) ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం (శత్రర్థక, క్త్వార్థ, చేదర్థక వాక్యాల నుండి ఒకదానిని అడగాలి)

2) బహుళైచ్ఛిక ప్రశ్నలు (అ - ఆ) 2 × 1 = 2

అ) ఉదాహరణ - అలంకారాన్ని గుర్తించండి.
ఆ) పదము - గణమును గుర్తించుట.

3) ఒక వాక్యంలో జవాబులు రాయడం. (అ - ఆ) 2 × 1 = 2

సొంత వాక్యాలు

సూచన - అ మరియు ఆ ప్రశ్నలు సొంత వాక్య ప్రయోగాలకు సంబంధించినవి.
ఇచ్చిన పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయాలి.

II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

4) ప్రతిపదార్థములు / పద్య పూరణ - భావం 1 × 5 = 5

❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '* ' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటి నుండి ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయాలి. (లేదా)
❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '* ' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటికి మొదలు, చివర ఇవ్వాలి. వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయాలి.

5) అపరిచిత పద్యం - ప్రశ్నలు - జవాబులు 5 × 1 = 5

❖ సుమతీ, వేమన, కుమార, తెలుగుబాల మొదలైన శతక పద్యాల నుండి ఒక చిన్న పద్యాన్ని ఇవ్వాలి. ఆ పద్యం ఆధారంగా 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులను వాక్యంలో రాయాలి.

6) అపరిచిత గద్యం - ప్రశ్నలు - జవాబులు 5 × 1 = 5

❖ ఒక అపరిచిత గద్యాంశాన్ని సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి. వాని నుండి 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులు వాక్యంలో ఇవ్వాలి.

7) ఉపవాచకం - వాక్యములకు కాండల పేర్లు గుర్తించడం 5 × 1 = 5

❖ ఉపవాచకంలోని ఆరు కాండల నుండి 5 వాక్యాలను ఇవ్వాలి. వాటిని చదివి ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు రాయాలి.

III. వ్యక్తీకరణ - సృజనాత్మకత (38 మార్కులు)

❖ లఘు సమాధాన ప్రశ్నలు. (8 నుండి 16 వరకు ప్రశ్నలు) 9 × 2 = 18

సూచన : **లఘు సమాధాన ప్రశ్నలకు 4 వాక్యములకు మించకుండా సమాధానములు వ్రాయాలి.**

ప్రశ్న సంఖ్య

8వ ప్రశ్న : పద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవిపరిచయం ఇవ్వాలి.

9వ ప్రశ్న : పద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి ఇవ్వాలి.

10వ ప్రశ్న : గద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవి పరిచయం ఇవ్వాలి.

11వ ప్రశ్న : గద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి ఇవ్వాలి.

12/13వ

ప్రశ్నలు : గద్యభాగ పాఠ్యాంశాలలో వ్యక్తీకరణ సామర్థ్యం నుండి **'రెండు'** లఘు సమాధాన ప్రశ్నలను అడగాలి.

14 - 16

ప్రశ్నలు : ఉపవాచకం నుండి ఈ క్రింది **'మూడు'** లఘు ప్రశ్నలు అడగాలి. అవి :

1) పాత్ర స్వభావం 2) సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు 3) విషయాత్మక ప్రశ్న

❖ వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. (17 నుండి 20 వరకు ప్రశ్నలు) 4 × 5 = 20

సూచన : వ్యాసరూప ప్రశ్నలు 10 వాక్యములు మించకుండా జవాబును వ్రాయాలి.

17వ ప్రశ్న : పద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు అడగాలి. వాటిలో **ఒక** దానికి సమాధానం రాయాలి.

18వ ప్రశ్న : గద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి వ్యాసరూప సమాధానం రాయాలి.

19వ ప్రశ్న : ఉపవాచకం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి.

20వ ప్రశ్న : పద్య, గద్య పాఠ్యాంశముల నుండి **రెండు** సృజనాత్మక ప్రశ్నను ఇవ్వాలి. వాటిలో ఒక దానికి జవాబు రాయాలి.

సూచన : సామాజిక అంశాలను దృష్టిలో ఉంచుకుని **ఒక** సృజనాత్మక ప్రశ్నను అడగాలి.

ఉదా : 1) లేఖ, 2) కరపత్రము 3) ఇంటర్వ్యూ 4) నినాదాలు

విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	మార్కులు	శాతము
1.	అవగాహన - ప్రతిస్పందన	20	28%
2.	వ్యక్తీకరణ - సృజనాత్మకత	38	54%
3.	భాషాంశాలు	12	17%
	మొత్తం	**70**	**100%**

విషయరూప భారత్వ పట్టిక

క్ర.సం.	ప్రశ్నల రకము	ప్రశ్నల సంఖ్య	కేటాయించిన మార్కులు	శాతం
1.	వ్యాసరూప	5	25	36%
2.	లఘు సమాధాన	9	18	25%
3.	అతి లఘు	15	15	21%
4.	లక్ష్యాత్మక	12	12	17%
	మొత్తం	**41**	**70**	**100%**

విషయ భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	మార్కులు	శాతము
1.	పద్యం	19	27%
2.	గద్యం	23	32%
3.	ఉపవాచకం	16	22%
4.	భాషాంశాలు	12	17%
	మొత్తం	**70**	**100%**

ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	మార్కులు	శాతము
1.	సులభం	20	36%
2.	సాధారణం	35	42%
3.	కఠినం	15	22%
	మొత్తం	**70**	**100%**

10వ తరగతి - కాంపోజిట్ తెలుగు - బ్లూప్రింట్

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	అవగాహన-ప్రతిస్పందన				వ్యక్తీకరణ-సృజనాత్మకత			భాషాంశాలు			మొత్తం			
	పాఠ్యాంశాలు	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	వ్యాస	లఘు	లక్ష్య	వ్యాస	లఘు	లక్ష్య	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య
1.	పద్యం	1(5)	-	5(1)	-	1(5)	2(2)	-	-	-	-	2(5)	2(2)	5(1)	-
2.	గద్యం	-	-	5(1)	-	2(10)	4(2)	-	-	-	-	2(10)	4(2)	5(1)	-
3.	ఉపవాచకం	-	-	5(1)	-	1(5)	3(2)	-	-	-	-	1(5)	3(2)	5(1)	-
4.	భాషాంశాలు	-	-	-	-	-	-	-	-	-	12(1)	-	-	-	12(1)
	మొత్తం	**5**	**-**	**15**	**-**	**20**	**18**	**-**	**-**	**-**	**12**	**25**	**18**	**15**	**12**
		20				**38**			**12**			**70**			